

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 12 జనవరి 2024


# ఎన్నికల సన్నాహక సమావేశం..!



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; రానున్న లోకసభ ఎన్నికల -2024 , ను దృష్టి లో ఉంచుకొని అధికారులందరూ అప్రమత్తం గా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం మెదక్ - 06 పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం లో జిల్లా ఎస్పీ డా: బి బాలస్వామి ఐపీఎస్ , సిద్ధిపేట అదనపు కలెక్టరు గరిమ అగర్వాల్ తో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న లోకసభ ఎన్నికల కోసం జిల్లా అధికారులకు దిశ నిర్దేశం చేశారు. (మెదక్ ,నర్సాపూర్ , సిద్దిపేట ,దుబ్బాక , గజ్వేల్, సంగారెడ్డి,పటన్ చెరువు,) నియోజకవర్గ లలో వనరబుల్ మ్యాపింగ్,తయారు చేయాలని, ఫామ్ 6 ,ఫామ్ 8 లు పెండింగ్ లో ఉంటే త్వరిత గతిన పూర్తి చేయాలని, ఫామ్ ప్రాసెస్ ఏది కూడా పెండింగ్ లో ఉందొద్దన్నరు.స్వీప్ కార్యక్రమాలు పూర్తి స్థాయి లో వినియోగించుకోవాలని, ఎన్నికల సిబ్బందిని నియమించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు.ఎస్ఎస్టి ఏటి వివిస్టి,ఎఫ్ఎస్టి ఎంసిసి లాంటి అన్ని టీమ్ ల ను పక్బందిగా నియమించాలని, నూతన టీమ్ లను ఏర్పాటు చేయాలన్నారు.7 నియోజక వర్గాలకు నోడల్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్,రిసెప్షన్ సెంటర్,స్ట్రాంగ్ రూం , కౌంటింగ్ సెంటర్ లను అధికారులు



పరిశీలించాలన్నారు.ఓటరు నమోదు పూర్తిచేయాలని,ఓటరు నమోదు లో ఫోటో మార్పు,డబుల్ ఎంట్రీ, చిరునామా మార్పు,మరణించిన వారి వివరాలు సరిచూడలన్నరు. పోలింగ్ కేంద్రాల వివరాలు , సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు ,ఃబ్బి లకు శిక్షణ ఇవ్వలని, 1,2 వా ర్యానీడమైజేషన్ పూర్తి చేయాలని,పోస్టల్ బ్యాలెట్ ,ఫామ్ 12 ను పూర్తి చేయాలని,ఓటరు జాబితా ను చివరి పబ్లికేషన్ కు పూర్తి చేసి అందిచలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో అదనపు వేంకటేశ్వర్లు, సిద్ధిపేట అదనపు కలెక్టరు గరిమ అగర్వాల్ ,ఆర్డీఓ లు తహశీల్దార్ లు,అదనపు ఎస్పీ పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న పోరాటం మరువలేనిది

## : నీలం మధు ముదిరాజ్..

పటాన్ చెరు మేజర్ న్యూస్ : ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వడ్డే ఓబన్న సేవలు మరువలేనివని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు.వడ్డే ఓబన్న 217 వ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ గ్రామంలోని నీలం మధు తన కార్యాలయంలో వడ్డేఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బాల్య మిత్రుడిగా ముఖ్య అనుచరుడిగా, సేనాధిపతిగా చిన్న, సన్నకారు రైతులను వేధిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబాపుట ఎగురవేసిన మహనీయుడు వడ్డే ఓబన్న అన్నారు.నేటి తరం ఆ మహనియుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వలేపు వెంకటేశ్, మంజలి శ్రీనివాస్, ఈశ్వర్,రాజు,నగేష్, రాము రాయుడు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ నుంచి నీటి విడుదల రైతులకు ప్రయోజనం

## మెదక్ ఎమ్మెల్యే డా: మైనం పల్లి రోహిత్ రావు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని విడియో విడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టరు రమేష్ తో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా:మైనం పల్లి రోహిత్ రావు మాట్లాడుతూ సింగూర్ నుంచి నీటి విడుదల వల్ల రైతులకు లబ్ది చేకూరుతుందన్నరు.రైతు కు ఏ లాంటి నష్టం జరగకుండా చూస్తామన్నారు .అదనపు కలెక్టరు రమేష్ మాట్లాడుతూ సింగూర్ నుంచి నీటి విడుదల రైతులకు ప్రయోజనమన్నరు ,రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ అధికారులు ఖ్బీ యేసయ్యా, ఈ ఈ శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఓటరు నమోదుపై... అవగాహన కార్యక్రమాం

## : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : ఓటరు నమోదు పై అవగాహన కల్పించడంలో భాగంగా ఈ నెల 19 వరకు రోజు వారీ స్వీప్ కార్యక్రమాల షెడ్యూల్ ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.నేటి(ఈ నెల 11) నుండి జనవరి 19 వరకు జిల్లాలోని పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్, గేటెడ్ కమ్యూనిటీలను ఈ ఆర్వోలు, ఏఈఆర్వోలు ,సి ఎస్ ఆర్ నోడల్ అధికారి, పరిశ్రమలు,కార్మిక శాఖ అధికారులతో కలిసి సందర్శించి, పరిశ్రమలలో పరిశ్రమ ల వర్కర్లతో ఓటర్ అవేర్నెస్ ఫోరమ్స్ ఏర్పాటు చేసి, ఓటర్ నమోదు పై అవగాహన కల్పిస్తారని, అదేవిధంగా ఈ ఆర్ ఓ లు, ఏఈఆర్ ఓ లు, బి ఎల్ వో లు మున్సిపల్ కమిషనర్లు గేటెడ్ కమ్యూనిటీ లు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ల తో సమావేశాలు నిర్వహించి పట్టణ ప్రాంత ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జనవరి 12 న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీలలో గ్రామసభలు నిర్వహించి, ఓ ట రు జాబితాను చదివి వినిపించి, జాబితాలో అర్హులు ఎవరైనా లేనట్లయితే ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో 12న ఉదయం 9 గంటలకు పట్టణంలోని ఐబి నుండి పాత బస్టాండ్ వరకు యువ ఓటర్లు, కళాశాలల విద్యార్థులు, యువత, అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 4:00 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో మహిళలకు రంగవల్లి పోటీలు, కైట్ ఫెస్టివల్ (పతంగుల పండుగను)నిర్వహిస్తారని తెలిపారు.ఈనెల 12 నుండి 17 వరకు నియోజకవర్గ కేంద్రాలలో బైక్/సైకిల్ ర్యాలీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.17న ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లకు ఓటర్ నమోదుపై అవగాహన కల్పిస్తారని, 18 న జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తారని తెలిపారు.ఈనెల 19 వరకు స్వయం సహాయక సంఘాలు, దివ్యాంగులు, వృద్దులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఓటరు నమోదు పై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. తేదీ 1-1-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఈనెల 22 వరకు ఓటరు నమోదు,మార్పులు,చేర్పులకు అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఇట్టి అవకాశాన్ని అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# స్ఫూర్తిదాయకం ఈ చిన్నారులు

- స్కూల్ సిబ్బందికి అయోధ్య నుంచి వచ్చిన పూజా అక్షింతలు పంపిణీ చేసిన చిన్నారులు
- నాడు పాకెట్ మనీ తో రామాలయం నిర్మాణానికి విరాళం . నేడు అయోధ్య పూజా అక్షింతలు పంపిణీ
- ఇప్పటికే పలు కార్యక్రమాల్లో రాష్ట్ర గవర్నర్ తమిళసైతో పాటు కేటీఆర్ మొదలగు పలువురి అభినందనలు





జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నేడు దేశవ్యాప్తంగా రామాలయం ప్రారంభం గురించి స్మరిస్తూ అయోధ్య నుంచి వచ్చిన పూజా అక్షింతలు ప్రజలకు పంపిణీ చేయడం లో హిందూ భంధువులందరూ నిమగ్నమయ్యారు. పలు ప్రాంతాల్లో చిన్నారులు కూడా తమ భాధ్యత గా భావించి భక్తి తో పూజా అక్షింతలు పంపిణీ చేస్తున్నారు. ఇదే కోవలో ఈ చిన్నారులు కూడా వున్నారు. ఎప్పుడు కొత్త కొత్త ఆలోచనలతో తమ పాకెట్ మనీ తో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న స్వతంత్ర సమరయోధుల కుటుంబం కి చెందిన చిన్నారులు వుట్టా లిఖిత, వుట్టా కేదార్ రామ్. వెంకటగిరి, శ్రీకృష్ణ నగర్ సి బ్లాక్ శ్రీ సాయిరాం స్కూల్ లో చదువుతున్న ఈ చిన్నారులు అయోధ్య నుంచి వచ్చిన పూజా అక్షింతలు తాము చదువుతున్న స్కూల్ ఉపాధ్యాయులకు, సిబ్బంది కి, ఆయా లకు పంపిణి చేశారు. కొన్ని రోజులుగా అక్షింతలు కోసం ఎదురుచూస్తున్న సిబ్బందికు వుట్టా లిఖిత, వుట్టా కేదార్ రామ్ అయోధ్య నుంచి వచ్చిన పూజా అక్షింతలు, ఫోటోస్, కరపత్రం పంపిణీ చేశారు. ఈ చిన్నారులు గతం లో రామాలయం నిర్మాణానికి పాకెట్ మనీ తో విరాళం అందించి రాష్ట్ర గవర్నర్ తమిళసై తో పాటు కేటిఆర్ మొదలగు పలువురి అభినందనలు పొందిన సంగతి తెల్సిందే. ప్రముఖ సామాజిక కార్య కర్త, రక్తదాత వుట్టా రామకృష్ణ కుమార్తె, కుమారుడు ఈ చిన్నారులు.

# పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం పలు హామీలు ఇవ్వడం జరిగింది.దానిలో బాగంగా సరూర్ నగర్ కట్ట వద్ద నూతనంగా నిర్మించదలచిన బ్రిడ్జి వెడల్పు పనులను అధికారులచే కలిసి సుధీర్ రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడానికి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో అధ్యయనం చేయడం జరిగిందని తెలిపారు.దానిలో బాగంగా సరూర్ నగర్ కట్ట,పోస్ట్ ఆఫీస్ చౌరస్తా,గాంధీ బొమ్మ దగ్గర రోడ్డు విస్తరణ పనులు చేయడం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు అధిగమించవొచ్చు అని తెలిపారు.దానిలో బాగంగా ఇట్టి బ్రిడ్జి వెడల్పు పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఒక్కొక్కటిగా పనులు ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,కందికంటి శ్రీధర్ గౌడ్,రమణారెడ్డి,యదా శంకర్,వీక్కీ,శివరాం,ప్రదీప్ అధికారులు ఈ.ఈ.శ్రీనివాస్,ఏ.ఈ. ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటా

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజల కష్టాలను తీర్చడంలో ఎప్పుడూ ముందు ఉం టా మని, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి స్థానికంగా నెలకొన్న ప్రతి సమ స్య ను తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గురు వా రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజా ప్ర తినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ప్రజలకు ఎల్లవేళలా ఏ సమస్య ఉన్న పరిష్కరించేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ అన్నారు.



## జోనల్ కమిషనర్, కూకట్‌పల్లి సిఐలను అభినందించిన సీనియర్ జర్నలిస్ట్ యాకయ్య





కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి జోనల్ కమిషనర్ గా నియమితులైన అభిలాష అభినవ్ ఆభినందనలు తెలి పారు. తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్య క్షులు గంధం రాములు మాదిగ జర్నలిస్టుల ఫోరం అధికార ప్రతినిధి సీనియర్ జర్నలిస్ట్ ఎర్ర యాకయ్య లు జోనల్ కమిషనర్ కు అభినందన్ తెలిపిన వారిలో ఉన్నారు. కూకట్ పల్లి సిఐగా నియమితులైన కృష్ణమోహన్ ను ఎర్ర యాకయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత అధికారులు మారడం అభినందనీయమని పేర్కొన్నారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అధికారులు ప్రజలకు నిస్వార్థంగా సేవలందించి వారి అభిమానాన్ని చూరగొనాలని సూచించారు.

## ఘనంగా అబ్దుల్ హమీద్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్ బస్తీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ పుట్టినరోజు వేడుకలు డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానందనగర్ వార్డు కార్యాలయంలో, సఫ్దార్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ పాల్గొని పూలమాల వేసి, కేక్‌కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, యోగిరాజు, రాము యాదవ్, యూసుఫ్, సలీమ్, సఫి, పర్వత్‌నగర్ బాబా, లక్ష్మి, బీఆర్‌ఎస్ నాయకులు, సఫ్దార్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.



# న్యాయం చేయండి



కాప్రా, మేజర్‌న్యూస్ : వీఎస్‌ఆర్ సూపర్ మార్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ సీఎం రేవంత్ రెడ్డి నీ కల్సారు. 2యేళ్ళ నుండి తమకు వేతనం లేదని ఉద్యోగులు సీ ఎం కు తెలిపారు. 275రోజుల నుండి చేస్తున్న రిలే నిరహార దీక్ష లో ఉన్నట్లు వారు తెలిపారు.1000,మంది ఉద్యోగులు భవిషత్తు బాగుకు చొరవ చూపాలని న్యాయం చేయాలని సీఎం కు వీఎస్ఆర్ విన్నవించారు. సీ ఎం రేవంత్ రెడ్డి బాధితులకు సత్వరమే న్యాయం చేసేందుకు ముందుకు వచ్చారు.ఉద్యోగులు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. **ముషీరాబాద్/ మేజర్ న్యూస్**

## శ్రీశ్రీ విశ్వధర్మజ స్వామీజీని ఘనంగా సత్కరించిన రఘునాథ్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలోని శ్రీరామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ నెల 22 న అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శ్రీశ్రీ విశ్వధర్మజ స్వామీజీకి రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుండి ప్రత్యేక ఆహ్వానం అందిన సందర్భంగా గురువారం చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి స్వామీజీని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వులిపాటి నాగరాజు,దుర్గాప్రసాద్, మురళి,సందీప్ రెడ్డి, భాస్కర్, ప్రవీణ్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# ఊరికి వెళ్తున్న క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోండి

### సీఐ విజయ్ కుమార్

ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. పండుగ వేడుకలు జరుపుకోవడానికి తమ సొంత ఊరికి ప్రయాణం అవుతున్న సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని బోరబండ ఇన్స్‌పెక్టర్ ఎస్.విజయ్ కుమార్ ప్రజలకు సూచించారు. పీఎస్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ సంక్రాంతి. ఈ మేరకు ఎక్కువ శాతం ప్రజలు ఈ వేడుకలు జరుపుకోవడానకి తమ సొంత ఊరికి వెల్లడ్డం ప్రతీ సంవత్సరం చూస్తుంటాము. ఊరికి ప్రయాణం అవుతున్న సమయంలో బంగారు ఆభరణాలు, క్యాష్ బ్యాంక్‌లో లేక నమ్మకమైన



భందువుల ఇంటిలో భద్రపరచడం ఎంతో ఉపయోగంగా ఉంటుందని అలాగే తాళం చేయి ఇంటి పరిసరాలలో పెట్టకుండ ప్రతీ కుటుంబ సభ్యులు తమ వద్ద ఒక తాళం చేయి ఉండే విధంగా చూసుకోవాలని సీఐ ప్రజలకు సూచించారు. సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం , వాహనాల లాక్‌లను పరిశీలించడం తో పాటు ఊరికి వెల్తున్నప్పుడు స్థానిక పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. బద్రత నిమిత్తం పోలీసు శాఖ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని ఈ మేరకు ప్రతీ బస్తీ, కాలనీలలో సీసి కెమరాల ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు రాత్రి సమయంలో పోలీసు పెట్రోలింగ్ పెంచామని సీఐ తెలిపారు . ప్రజలు సైతం తమ వంతు సహాకారం అందజేస్తే ఆసాంఘిక కార్యక్రమాలకు పూనుకుంటున్న వారి ఆట కట్టించడానకి ఆస్కారం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

# కొలిచే భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ చిత్తారమ్మ



### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుందిగల్ మేజర్ న్యూస్ : గాజులరామారం చిత్తారమ్మ దేవి కొలిచే భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతోందని, ప్రతీ సంవత్సరం జాతర కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారని, ఈ సారీ కూడా జాతర సంబురాలు అంబరాన్ని అంటేలా ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయ కమిటీ సభ్యులు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరుగనున్న శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూన అంతయ్య గౌడ్, బాలరాజు, నర్సింహా, పెంటా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృాఎద్ధి పనులకు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ గురువారం తెలంగాణ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి,ఐటీ,పరిశ్రమలు,అసెంబ్లీ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్బంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాలలో చేపట్టాల్సిన అభివృాఎద్ధి కార్యక్రమాల వివరాలను జగదీశ్వర్ గౌడ్ మంత్రి కి వివరించారు.దీంతో మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి అతిత్వరలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.



# శ్రీ సాయి చైతన్య స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : అంతరించిపోతున్న సంస్కృతి, సంప్రదాయాలను నేటి యువతరానికి తెలియజేసేందుకు విద్యార్థులకు తెలియజెప్పేలా సంక్రాతి సంబురాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ముషిని శ్రీనివాస్ అన్నారు. గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్‌లో శ్రీ సాయి చైతన్య హైస్కూల్‌లో సంక్రాంతి పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో మన సంస్కృతి సంప్రదాయాలు, సంక్రాంతి విశిష్టత తెలియజేసేలా వివిధ పోటీలను నిర్వహించారు. బొమ్మల కొలువు, పల్లెల్లో సంక్రాంతి, భోగి కుండల అలంకరణ, రంగోలి, గంగిరెద్దుల విన్యాసాలు, కోడిపందాలు, రంగు రంగుల క్లాత్‌లతో ప్రభను తయారు చేసి వీధుల్లో ఊరేగించారు. పాఠశాల చిన్నారులు ఉదయం నుంచి సాయ ంత్రం వరకు ఆటపాటలతో హడావిడి చేసారు. ఉపాధ్యాయులు





గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా పాఠశాల ఆవరణాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు వివిధ కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహి స్తుంటామని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యం కోసం సాయం అందించిన పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మెట్టుగూడ లోని ఆలుగడ్డ బావి ప్రాంతానికి చెందిన ఉమామహేశ్వర్ రావు అనారోగ్యంతో సతమతమవుతూ సీతాఫలమండిలోని ఎమ్మెల్యే కార్యాలయాన్ని తగిన సాయం కోసం ఆశ్రయించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆయనకు రూ.లక్ష మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)ద్వారా ఎల్ఓసీ పత్రాన్ని ఆసుపత్రిలో చికిత్స చేసుకొనేందుకు అందించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలకు తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని అన్నారు.

## కూకట్‌పల్లి సిఐ కృష్ణమోహన్‌కు అభినందనలు తెలిపిన భాస్కర్ రెడ్డి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కూకట్పల్లి పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్గా పదవి బాధ్యతలు స్వీకరించిన డి.కృాఎష్ణమోహన్ కు గురువారం శాలువతో సన్మానించి పుష్పగుచం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట ఓసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై భాస్కర్ రెడ్డి,గిరి రాజిరెడ్డి,అశోక్ చారి,శ్రీనివాస్ చారి, నాగిరెడ్డి,తదితరులు ఉన్నారు.

## రామజన్మ భూమి తీర్థ ట్రస్ట్ నుండి శ్రీశ్రీశ్రీ వీరధర్మజ స్వామీజీకి ఆహ్వానం

## స్వామీజీని సత్కరించిన ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలోని శ్రీరామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ నెల 22 న అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న విషయం విదితమే.ఈ నేపత్యంలో శేరిలింగంపల్లి బిహెచ్ఈఎల్ ప్రాంతానికి చెందిన వీర్రబహ్మేంద్ర స్వామి పీఠాధిపతులు శ్రీశ్రీ విశ్వధర్మజ స్వామీజీకి రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుండి ప్రత్యేక ఆహ్వానం అందింది.ఈ విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ స్వామీజీని కలుసుకొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ స్వామీజీ ఆశీర్వాదం తీసుకున్నారు.శేరిలింగంపల్లి నుండి స్వామీజీకి ప్రత్యేక ఆహ్వానం అందడం నియోజకవర్గ ప్రజల పూర్వ జన్మ సుకృాఎతం అన్నారు.ఈ కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డి,దుర్గాప్రసాద్,తిరుమల్లేష్ తదిరతరులు ఉన్నారు.

# విశ్వవిద్యాలయాలు జ్ఞాన కేంద్రాలుగా ఉండాలి: ప్రొఫెసర్ తిలక్






పటాన్‌చెరు, మేజర్ న్యూస్ : విశ్వవిద్యాలయాలు కర్మాగారాలుగా కాకుండా జ్ఞాన సముపార్జన కేంద్రాలుగా ఉండాలని, 2020 జాతీయ విద్యా విధానాన్ని ఉటంకిస్తూ యూనివర్శిటీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్, ఇండియా పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ జంధ్యాల బి.జి. తిలక్ చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఆయన 'విశ్వవిద్యాలయాలు: అంతరించిపోతున్న జాతులు?' అనే అంశంపై అతిథ్య ఉపన్యాసం చేశారు. విజ్ఞాన వృద్ధిని పెంపొందించడానికి, మేధో ఉత్తేజాన్ని అందించడానికి విశ్వవిద్యాలయాలు స్వయం ప్రతిపత్తిని కొనసాగించాల్సిన అవసరాన్ని అధ్యాపకులు, విద్యార్థులకు ఆయన నొక్కి చెప్పారు. పరిపుష్టమైన ఆర్థిక వనరులు, అధ్యాపకులకు నుంచి నేతనాలు విశ్వవిద్యాలయాలను పునరుజ్జీవింపజేయడంలో తోడ్పడతాయన్నారు. అధ్యాపకుల నియామకంలో వైవిధ్యం ఉండాలని, వారు విద్యార్థులతో మమేకం కావాల్సిన అవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. అలాగే వ్యక్తులు, సమాజం.రెండింటికీ అధిక రాబడినిచ్చే ప్రజా ప్రయోజనంగా ఉన్నత విద్యలో పెట్టుబడి పెట్టడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. తొలుత, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ అతిథిని పరిచయం చేయగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ దీప్సిఖా సాహూ వందన సమర్పణతో ముగిసింది. ఈ ఆతిథ్య ఉపన్యాసానికి అటు అధ్యాపకులు, ఇటు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. ప్రొఫెసర్ తిలక్ వారి సందేహాలను నివృత్తి చేయడమే గాక, విశ్వవిద్యాలయాల భవిష్యత్తుపై లోతైన అవగాహనను కల్పించారు. సోషియాలజీ విభాగం క్లిష్టమైన ఆలోచనలను ప్రేరేపించే, ముఖ్యమైన సామాజిక సమస్యలపై అర్థవంతమైన చర్చలను ప్రోత్సహించే కార్యక్రమాలను నిర్వహించడం అనవాయితీగా పెట్టుకుంది.

# ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

## -ముగ్గులు వేసిన బాలికలు – పతంగులు ఎగురవేసిన బాలురు



రాయపోల్, మేజర్ న్యూస్: రాయపోల్ మండలం పరిధిలోని వడ్డేపల్లి, కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి ముందస్తు సెలవుల దృష్ట్యా గురువారం పాఠశాల చివరి రోజు కావడంతో బడిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా బాలికలు రంగురంగుల ముగ్గులు వేసి అందరిని ఎంతగానో ఆకట్టుకున్నారు. బాలురు కేరింతలతో.. ఆనందోత్సవాల మధ్య రంగుల పతంగులు ఎగురవేశారు. పతంగులు ఎక్కువ ఎత్తులో ఎగురవేసిన బాలురకు, అందంగా రంగుల ముగ్గులు వేసిన బాలికలకు పాఠశాల తరఫున బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య , నాగరాజు, ఉపాధ్యాయులు, సుధాకర్ రెడ్డి, రజిని సుధాకర్, వరప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, బాల్రెడ్డి, కృష్ణవంశీ, రమాదేవి, స్రవంతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి.

- సర్పంచ్ నర్సింలు, మాజీ ఎంపిటిసి అంతిరెడ్డి
- ది మాస్టర్ మైండ్స్ స్కూల్లో ముగ్గుల పోటీలు
- విజేతలకు బహుమతి ప్రధానం





పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామంలోని ది మాస్టర్ మైండ్స్ స్కూల్లో గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ది మాస్టర్ మైండ్స్ స్కూల్ చైర్మన్ రాజు సంఘాని, డైరెక్టర్ నాగరాజు ల సలహాలు, సూచనల మేరకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ దీప తెలిపారు. ఈ యొక్క ముగ్గుల పోటీలలో విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ముగ్గులను వేశారు. ఈ ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి గీత శ్రీ, రెండవ బహుమతి యమున, మూడో బహుమతి ప్రమీల, కన్సోలేషన్ బహుమతి మౌనిక లు గెలుపొందారు. ఈ యొక్క బహుమతులను ముఖ్య అతిథులుగా హాజరైన ఇంద్రేశం సర్పంచ్ నర్సింలు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంతిరెడ్డిగారి అంతిరెడ్డి ల చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చదువుతోపాటు అన్ని రంగాల్లో కార్యక్రమాలు చేపడుతున్న ది మాస్టర్ మైండ్స్ యాజమాన్యం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పండగ విశేషాలన్నీ సందర్భంగా వారు వివరించారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ది మాస్టర్ మైండ్స్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

: తహల్దార్ జె. భానుకిరణ్



నాల్కల్, మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 18ఏళ్లు నిండిన ప్రతినీ ఒక్కరూ తన పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించుకోవాలని తహల్దార్ జె. భానుకిరణ్ సూచించారు. ఈ సందర్భంగా గురువారం నాడు స్థానిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలో 18 సంవత్సరాలు నిండి ఓటరు జాబితాలో పేరు నమోదు లేకుండా ఏ ఒక్కరు లేకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్ఓపై ఉందన్నారు. ప్రతి గ్రామంలో ఓటు నమోదు అవగాహన సదస్సులు నిర్వహించి ఫారం 6 ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా ఎవరైనా ఓటరు చనిపోయిన వారి పేర్లు ఓటరు జాబితాలో క్షుణ్ణంగా పరిశీలించి తొలగించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రతి అధికారితమ విధులను నియమ నిబంధనలు అనుసరించి మాత్రమే నిర్వర్తించాల్సి ఉంటుందని అనుమానాలు ఉంటే ఒకటికి రెండు సార్లు నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఉప తహశీల్దార్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూముల ఆక్రమణ పై విచారణ జరిపిస్తాం

## మండల కాంగ్రెస్ నాయకులు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణ దారులపై విచారణ జరిపించి నిజమైన వారికి భూములు అందేలా చూస్తామని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్ పెద్ద శంకరంపేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ నాయకులు నారాయణ గౌడ్ రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి జనార్ధన్ ఆర్యన్ సంతోష్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రజాప్రతినిధులుగా కొనసాగిన కొందరు నాయకులు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమై అయ్యాయని తాసిల్దార్ వినతి పత్రం అందజేశారని తాము దీన్ని స్వాగతిస్తూ ఈ భూముల ఆక్రమణ పై విచారణ జరిపించి చర్యలు గైకొనేలా ఎమ్మెల్యే ద్వారా కృషి చేస్తామని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు తిరుమలాపూర్ శివారులో అలాగే పెద్ద శంకరంపేట శివారులో గల సర్వే నంబర్ 1 లో నకిలీ పత్రాలు సృష్టించి భూములను తమ పేర్లపై రెగ్యులరైజ్ చేసుకున్నారని ఆరోపించారు ప్రభుత్వం నిరుపేదలు కబ్జాలో ఉంటే వారికి ప్రభుత్వం 58 59 జీవో ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం పేర్కొంటే దీన్ని ఆసరాగా చేసుకొని కొందరు బడా నాయకులు నకిలీ పత్రాలను సృష్టించి అధికారులను తప్పుదోవ పట్టించి తమ పేర్లపై రెగ్యులరైజ్ చేసుకున్నారని ఆరోపించారు అందుకు సంబంధించిన పత్రాలు అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వీటిని పత్రిక సమావేశంలో బహిర్గతం చేశారు ఈ భూముల ఆక్రమణ పై విచారణ జరిపించి ఏ పార్టీ వారు ఉన్న ఎంతటి వారు ఉన్న వారి నుండి భూమిని స్వాధీనం చేసుకొని నిరుపేదలకు అందేలా తాము కృషి చేస్తామన్నారు ఈ సమావేశంలో పట్కరి పండరి గంగారెడ్డి భాను గౌడ్ దాచ సంగమేశ్వర్ సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు

# పిఆర్‌టియు టిఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్దశంకరంపేట మండల శాఖ ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ నూతన క్యాలెండర్ ను గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరణ చేశారు.. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్రా చారి గారు,మండల నోడల్ ఆఫీసర్ వెంకటేశం .. ఎం ఓ ఎం బి నోడల్ ఆఫీసర్ రాజేశ్వర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ ..విట్టల్ .. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్ .. రాష్ట్ర కార్యదర్శి చంద్ర ప్రకాష్ , మరియు సత్య కుమార్ మండల అధ్యక్షులు గోపి,ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ మరియు మండల, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు...

# చేగుంట రిషి మెమోరియల్ పాఠశాలలో ముగ్గుల పోటీలు



చేగుంట: మేజర్ న్యూస్:- చేగుంట గ్రామంలోని రిషి మెమోరియల్ పాఠశాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ పోటీలలో గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థినిలు ఉత్సవంగా పాల్గొన్నారు. విద్యార్థినిలు వారికి కేటాయించిన గడుల లో ఇద్దరు విద్యార్థినిలు జతగా వివిధ రకాల రంగు రంగుల ముగ్గులను వేసి, సంక్రాంతి పండుగ శోభను తలపింపచేశారు. చిన్నారులు వేసిన రంగుల ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయి. న్యాయ నిర్ణేతలు విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి విజేతలుగా గీత పాఠశాలకు చెందిన హరిణి,ఆశ్లేష ,రెండవ బహుమతి విజేతలుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన వైష్ణవి, పల్లవి, మూడో బహుమతి విజేతలుగా రిషి మెమోరియల్ పాఠశాలకు చెందిన హర్షిత, కావ్య లు ఎంపికయ్యారు. విజేతలకు చేగుంట గ్రామ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల పేరున ముద్రించిన క్యాలెండర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాలలలో మొట్టమొదటిసారిగా గ్రామంలోని అన్ని పాఠశాలలను కలుపుకొని ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులను అందించిన ఘనత రిషి మెమోరియల్ పాఠశాల కే దక్కిందన్నారు. సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను చిన్నారులు అవగాహన చేసుకునే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం విశేషం అన్నారు. చిన్నారుల సృజనాత్మకతను వెలికి తీసే విధంగా అన్ని రకాల పోటీలను పాఠశాలలు నిర్వహిస్తే బాగుంటుందన్నారు. ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని వమ్ము కాకుండా విద్యాబోధన తో పాటు క్రమశిక్షణను పాటించేలా ,తమ కుటుంబ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే లా విద్యార్థి విద్యార్థినులను తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో రిషి మెమోరియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, చైర్ పర్సన్ సుష్మ ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

-డి.అంజయ్య మండల విద్యాధికారి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల నాగులపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాపూర్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించడం జరిగింది. నాగులపల్లి ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు, ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. విద్యార్థులు తరగతి సామర్థ్యం, ఉపాధ్యాయుల బోధన విధానం, విద్యార్థుల వర్క్ పుస్తకాలు పరిశీలించడం జరిగింది. కోనాపూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించి,10వ తరగతి 52 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని పరిశీలించి, సీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థుల ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలుపడం జరిగింది. రోజు ఉదయం 5 గంటలకు దత్తత తీసుకున్న ఉపాధ్యాయులు ఫోన్ చేయాలని తెలుపడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, మమత సిఆర్పిలు రాజేశ్వర్, మల్లేశం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోండి

- ఓటింగ్ శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలి.
- అందోల్ ఆర్డిఓ పాండు.



అందోల్ మేజర్ న్యూస్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికలలోగా అందోల్ నియోజకవర్గంలో 90% ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి కావాలని అందోల్ ఆర్డిఓ పాండు పేర్కొన్నారు, గురువారం నాడు అందోల్ ఆర్డిఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు, గత ఎమ్మెల్యే ఎన్నికలలో అందో లు లో 85% ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తయిందని దానికోసం మనమందరం కళాశాలలో అవగాహన సదస్సుల ద్వారా అంత సాధించామని ప్రస్తుతం ఎంపీ ఎన్నికల్లో కూడా వివిధ సాధనాల ద్వారా అవగాహన కల్పించి 90% ఓటర్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు, ఫామ్ 8 ద్వారా మార్పు చేసుకోవాలన్నారు రెండు స్థానాల్లో ఓటు హక్కు ఉన్నవారు ఒకే వద్ద ఓటు ఉండేలా చూసుకోవాలన్నారు, రెండు స్థలాలు ఓటు ఉంటే శిక్షార్హులు అవుతారన్నారు , ఇప్పటికే యంగ్ ఓటర్స్ 7725, నమోదు అయిందని 3.8 పర్సంటేజ్ నమోదు అయిందన్నారు, మొత్తం నియోజకవర్గంలో250866, ఓటర్లకు గా ను1, 27347, పురుషులు, 123512 మంది లు ఉన్నారు అన్నారు, ఈ నెల 12వ తేదీన ఆయా గ్రామాలలో దండోరా వేయించి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు, ఈ కార్యక్రమంలో అందోల్ తాసిల్దార్ ఆంటోనీ డీ ఏ వో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు,

# వీరోచితయోధుడు

## వడ్డే ఓబన్న ఆశయాలను కొనసాగిద్దాం.

### : డిఆర్ఓ నగేష్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; వీరోచిత యోధుడు, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత వడ్డే ఓబన్న ఆశయాలను కొనసాగిస్తూ, వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని జిల్లా రెవెన్యూ అధికారి నగేష్ పేర్కొన్నారు.గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో వడ్డే ఓబన్న జయంతోత్సవాన్ని అధికారికంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి డి ఆర్ ఓ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి, వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం అన్ని కులస్తులను, గతంలో మరుగునపడిన చరిత్రకారులను గుర్తించేలా వారిని స్మరించుకునేలా జయంతులను నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రతి వర్గంలో ఉన్న వీరుల చరిత్రను వెలికి తీసి, వారికి సముచిత గౌరవాన్ని ఇస్తున్నదని, అందులో భాగంగా నేడు వడ్డే ఓబన్న జయంతిని నిర్వహించుకుంటు న్నామని అన్నారు. వారి వీరోచిత పోరాట స్ఫూర్తి భావితరాలకు తెలియాలని అన్నారు. వడ్డెర సంగం జిల్లా అధ్యక్షులు లింగయ్య మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా స్థాయిలో వడ్డెర కుల సంఘానికి భవనం కావాలని, వడ్డెర కుల విద్యార్థులు చదువుకోవడానికి కుల ధ్రువీకరణ పత్రాల కోసం ఇబ్బందులు పడుతున్నారని, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డి ఆర్ ఓ ను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, టీజీవో జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్, డైరెక్టర్ కుల సంఘం జిల్లా అధ్యక్షులు లింగయ్య, దుర్గాప్రసాద్, గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి, జిల్లా అధికారులు, వడ్డెర కుల బాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

# టీవైజెయఫ్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన జర్నలిస్ట్ శేఖర్‌కు ఘనంగా సన్మానం యుత్ అధ్యక్షుడు ప్రభాకర్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ పేడరేషన్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన శేఖర్ ను రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రభాకర్ అధ్వర్యంలో గురువారం నాడు ఘనంగా సన్మానించడం జరిగింది ఈయొక్క కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అంబన్న, మాజీ ఉపసర్పంచ్ సిద్దారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీను, మైనార్టీ సీనియర్ యువనాయకులు రఫిక్,సద్దాం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మున పటేల్, మాజీ యస్ సీ సెల్ అధ్యక్షులు వీరేశం, సోషల్ మీడియా రాయికోడ్ మండల్ మోహన్, బి ఆర్మీ రాయికోడ్ మండల అధ్యక్షులు అనిల్ రావణ్ కోపరేటివ్ మెంబర్ పెంటన్న, మొగులయ్య, వెంకట్ బోయిని శ్రీనివాస్ వార్డు మెంబర్ శ్రీను మల్లన్న, అంజన్న, సంగన్న, రామయ్య, రవి, పొట్టిపల్లి శ్రీను పాల్గొని నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ ప్రజాప్రతినిధి ఛానల్ ద్వారా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి మంచి గుర్తింపు పొందినందుకు మ రాయికోడ్ మండల కె గర్వకారణమని హర్షం వ్యక్తం చేసారు ఈయొక్క సన్మానించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపిన ప్రజా ప్రతినిధి రిపోర్టార్ శేఖర్

# ఏటీఎం సెంటర్ల వద్ద మోసం చేసే దొంగల అరెస్ట్



చేగుంట మేజర్ న్యూస్ :-ఏటీఎం సెంటర్ల వద్ద నిలబడి అమాయక ప్రజలను గుర్తించి, వారిని ఏ మార్చి, వారి ఏటీఎం కార్డులను మార్చి మోసం చేసే ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు చేగుంట ఎస్సై హరీష్ గౌడ్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా బాల సముద్రం కు చెందిన నున్నపు శెట్టి కృష్ణమూర్తి, కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ జిల్లా ఆదూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ గా పనిచేసే మోహన్ తో కలిసి ఏటీఎంల వద్ద కాపు కాసి, అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. చేగుంట, దేవుని పల్లి, వేములవాడ ప్రాంతాలలో ఏటీఎంల వద్ద అనేక మంది అమాయక ప్రజలను మోసం చేసి, వారి ఏటీఎం కార్డులను మార్చి ,వారి అకౌంట్లు నుండి డబ్బులను దొంగిలించారు. నిందితులను చేగుంట లోని ఒక బ్యాంకు వద్ద పట్టుకున్నారు. వారి నుండి 2,09,500 రూపాయలను రికవరీ చేసి, రిమాండ్ కు తరలించారు. ఏటీఎంల వద్ద ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచార అందించాలని ఎస్సై హరీష్ గౌడ్ తెలిపారు.

# 'తెలుగురాజ్యం తెలుగు సాహిత్యంలో సంచలనం'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలుగురాజ్యం తెలుగు కల్చరల్ ఫౌండేషన్ తెలుగు సాహిత్యంలో సంచలనం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోపరాజు రవికుమార్ పుట్టినరోజును పురస్కరించుకుని చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో సంస్థ నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తెలుగు వారి సాహిత్యం కళలు,సంప్రదాయాల పరిరక్షణ , పేదవారి ఆకలి తీర్చే సంస్థ తెలుగురాజ్యమని గోపరాజు పేర్కొన్నారు. మహిళావిభాగాన్ని త్వరలో ప్రకటిస్తామన్నారు. ప్రముఖ రచయిత యం.బాలగంగాధరయ్యరచించిన 35వ పుస్తకం 'భానుతేజం'నవల ఆవిష్కరణ జరిగింది. క్యాలెండర్‌ను,పుస్తకాన్ని హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ ఆవిష్కరించారు.కవి రఘుశ్రీ(కీర్తిపురస్కార గ్రహీత, మానస సంస్థ అధినేత)భానుతేజం –నవల విశేషాలను పుస్తసమీక్ష ద్వారా వివరించారు. నగరంలోని యువనర్తకి, నృత్యగురువు, ఎందరో శిష్యులకు సంప్రదాయ నృత్యాన్ని శిక్షణ ఇస్తూ నాట్యానికి సేవలు అందిస్తున్న అర్చనను ఈ సందర్భంగా తెలుగు రాజ్యం ఆధ్వర్యంలో ఆత్మీయంగా సత్కరించారు.ఫ్రీబస్ మహిళలు ఆత్మగౌరవం అనే అంశంపై కవులు కవితాగానం చేసారు.సభను కవి తంగెళ్ళపల్లి కనకాచారి సమన్వయం చేసారు. జెగ్గన్నగారి శ్రీనివాసరావు, బొల్లిముంత వెంకటరమణ, డా.కోదాటి అరుణ, ఎం .సురేశ్(విద్యార్థి నేత), గాయకుడు సురేశ్ (కోదాడ)తో పాటు గోపరాజు రవికుమార్ బాలగంగాధరయ్యలు ఫ్రీబస్ ను ప్రశంసిస్తూ కవితాగానం చేసారు. రాష్ట్రప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయమన్నారు.ఈ పథకాన్ని సమీక్షించారు.మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన వరమని పేర్కొన్నారు. టీఎస్ఆర్టీసీని అభినందించారు. పి.పద్మజ కవులను ,తెలుగు రాజ్యం అధినేత గోపరాజును పుస్తక రచయిత బాలగంగాధరయ్యను అభినందించారు. గ్రంథాలయం కవులు,రచయితల సేవకు ఎప్పుడూ ముందుంటుందన్నారు. కవితాగానం చేసిన వారికి గ్రంథాలయం నుండి పలు పుస్తకాలను బహూకరించారు.

# కొత్త పాలసీని ప్రారంభించిన కోటక్ మహేంద్ర లైఫ్ ఇన్సూరెన్స్



బంజారాహిల్స్ మేజర్ న్యూస్: కోటక్ మహేంద్ర లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ టి యు ఎల్ ఐ పి టర్మ్ విత్ యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పాలసీని ప్రారంభించింది. ఇది వార్షిక ప్రీమియం కంటే వంద రెట్ల వరకు లైఫ్ కవరేజ్ ని అందించడంతోపాటు యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్ టి యు ఎల్ ఐ పి వంటి రాబడిని పొందే అవకాశాన్ని అందిస్తుంది ఇది తీవ్రమైన అనారోగ్యాలు మరియు ప్రమాదవశాత్తు మరణాల నుండి అదనవు రక్షణను అందిస్తుంది ఈ సందర్భంగా కోటక్ మహేంద్ర లైఫ్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ మహేష్ బాలసుబ్రమణ్యన్ మాట్లాడుతూ కోటక్ లైఫ్ లో కస్టమర్ సెంట్రిక్ విధానం డీఎన్ఏ లో కలిసిపోయి ఎల్లప్పుడూ మా మొదటి ప్రాధాన్యతగా మారింది టి యు ఎల్ ఐ పి మా కస్టమర్లకు టర్మ్ ప్లాన్ తో సమానమైన సమగ్ర రక్షణను అందించడమే కాకుండా యు ఎల్ ఐ.పి మాదిరిగానే వారి సంపదలను వృద్ధి చేయాలనే అవకాశాన్ని కూడా అందిస్తుంది ఇది మా కస్టమర్ యొక్క ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పెట్టుకుంది అని అన్నారు

# 23న జీవీఆర్ మీడియా ప్రతిభా పురస్కారాలు ప్రదానం



ముషీరాబాద్,మేజర్ న్యూస్ :త్యాగరాయగానసభలో ఈనెల 23న జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మీడియా ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గుదిబండి వెంకటరెడ్డి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.అన్ని మీడియా ఛానల్స్‌నుండి జర్నలిస్టులను సత్కరిస్తున్నట్లు తెలిపారు. షేక్ అన్సారి, అమృత చింతలగట్టు, దంటు అశోక్‌కుమార్,వేముల సత్యనారాయణ, గాజుల నాగార్జున,కొప్పిశెట్టి మురళీకృష్ణ, కుమ్మరి స్వామి, సంతోష్‌కుమార్ సోమిరెడ్డి ,ఎంవీ శివరావు, ఎన్.రామకృష్ణ,వెంకట్ గన్నవరపు, మదన్ మోహన్ సంగం, రాణి అనిమోని, ప్రదీప్ దేవసాల, పతిమనీస్‌కుమార్,హరినాథ్‌గుప్త–సత్కారం పొందే జర్నలిస్టులు.శ్రీశ్యామగాయత్రి మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకురాలు సంగీత గురువు చిల్లా శివపార్వతి,శిష్యబృందం చే సంగీత విభావరి సమర్పణ ఉంటుందని జీవీఆర్ తెలిపారు. బేబి శేషభట్టార్ ఆరోహిశరణ్య కూచిపూడి నృత్యప్రదర్శన ఉంటుందని తెలిపారు. సునీత రమేష్ వ్యాఖ్యానం ఉంటుందని అన్నారు.జస్టిస్ శేషశయనారెడ్డి,డా.చిల్లారాజశేఖర్ రెడ్డి డా.రామరాజు శ్రీనివాసరావు,ఎస్.రామసుబ్రహ్మణ్యం,బొప్పన నరసింహారావు, డా.కుసుమ భోగరాజు,గిడుగు కాంతికృష్ణ,కే.విజయలక్ష్మి,గోపరాజు రవికుమార్ –అతిథులుగా హాజరవుతారని తెలిపారు.వివీరాఘవరెడ్డి,ఏ.విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొంటారని జీవీఆర్ కార్యక్రమ వివరాలను తెలిపారు.మానవీయతను ప్రేమించడమే సంస్కృతి లక్ష్యమనేది తమ సంస్థ నినాదమని ఆయన తెలిపారు

## మెరుగైన మార్కెట్ రీచ్ కోసం ఉపనల్ సిఎన్‌సితో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రముఖ తయారీ సొల్యూషన్ ప్రొవైడర్, ఫిలిప్స్ మెషిన్ టూల్స్, దక్షిణ భారత తయారీ రంగంలో ప్రముఖమైన పేరు అయిన ఉపనల్ సిఎన్ సి సొల్యూషన్స్తో తన భాగస్వామ్యాన్ని సగర్వంగా ప్రకటించింది. ఫిలిప్స్ యొక్క ప్రఖ్యాత మ్యాచింగ్, సంకలిత నైపుణ్యాన్ని దక్షిణ ప్రాంతంలో ఉపనాల్ సిఎన్ సి యొక్క రీచ్తో కలపడం ద్వారా దక్షిణ భారత మార్కెట్లో కవరేజీని, ప్రాప్యతను బలోపేతం చేయడం ఈ సహకారం లక్ష్యం. ఉపనల్ సిఎన్ సి యొక్క కస్టమర్లు ఇప్పుడు విస్తరించిన మెటల్ కట్టింగ్ పోర్ట్‌ఫోలియో నుండి ప్రయోజనం పొందుతారు. ఇది ఫిలిప్స్ ఉత్పత్తుల యొక్క విస్తృత శ్రేణికి యాక్సెస్ ద్వారా ప్రారంభించబడుతుంది. ఈ ఆకట్టుకునే శ్రేణి ఫిలిప్స్ యొక్క అత్యాధునిక పీటెక్ పోర్ట్‌ఫోలియో లో భాగమైన ఫిలిప్స్ యొక్క ఎలక్ట్రికల్ డిశ్చార్జ్ మెషీన్లు (ఈడిఎంలు),సర్ఫేస్ గ్రైండర్లు, డబుల్ కాలమ్ మెషినింగ్ సెంటర్లు, పెర్ఫార్మెన్స్ లైన్ పివిఎం మెషినింగ్ సెంటర్లను కలిగి ఉంటుంది .కానీ వాటికి మాత్రమే పరిమితం కాదు. ఏరోస్పేస్, ఆటోమొబైల్, డై అండ్ మౌల్డ్, సెమీకండక్టర్ వంటి పరిశ్రమల్లోని తయారీదారులు ప్రత్యేకంగా ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం నుండి గొప్పగా ప్రయోజనం పొందేందుకు సిద్ధంగా ఉన్నారు. టెక్నాలజీల యొక్క పెరిగిన, సరళీకృత ప్రాప్యత, వాటి ఉత్పత్తి ప్రక్రియలలో వృద్ధి సామర్థ్యాన్ని పెంచే మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు.

# ఓబన్న జయంతి



ముషీరాబాద్ / మేజర్ న్యూస్ వడ్డెరుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి తమ వంతు సహకారం అందిస్తామని బీసీ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ డి. చంద్రశేఖర్, బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న 217 జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది.వడ్డెర ఆత్మ గౌవర భవన సముదాయ ట్రస్టీ చైర్మన్ జెరిపేట సత్యనారాయణ, వడ్డెర సంఘం గన్ను దెబ్బ అధ్యక్షుడు వేముల వెంకటేశ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీసీ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ డి. చంద్రశేఖర్, వడ్డెర ఫెడరేషన్ ఎండీ శ్రీనివాస్రెడ్డిలు హాజరై వడ్డె ఓబన్ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డె ఓబన్న మునిమనువడు మంజుల బాల నర్సింహుడు రచించిన 'వడ్డె ఓబన్న జీవిత చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించారు. 1 అనంతరం వారు మాట్లడుతూ వడ్డెరులు ఐఖ్యంగా ముందుకు సాగినప్పుడే ఇలాంటి మరిన్ని గొప్ప కారిక్రమాలు నిర్విహించుకోగలమని తెలిపారు. ప్రభుత్వం నుంచి వడ్డెరుల సంక్షేమ, అభివృద్ధికి సహకారం ఉంటుదన్నారు చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓబన్న ను గుర్తించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎత్తిరి అంతయ్య, సంఘాల నాయ కులు శివరాత్రి ఐలమల్లు, దుండుగులు రాజ్యలక్ష్మి, ఎత్తిరి మారయ్య, ఓర్సు కృష్ణయ్య, ట్రస్టు డైరెక్టర్లు ఎం.వెంకటేశ్, వల్లెవు వెంకటేశ్, శివ భూపతి, హన్మంతు, యాదయ్య, లింగయ్య, సుధాకర్, వరకుప్పల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.




1000 యురోలాజికల్ రోబోటిక్ సర్జరీలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏషియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ యూరో మరియు ఆంకాలజీ రోబోటిక్ సర్జరీ బంజారాహిల్స్ నిర్వహించిన మీడియా సమావేశం



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ఇంద్రనగర్ కాలనీ ఫేజ్–2 వెల్ఫేర్ అసోసియేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ గురువారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు హాజరె ఆవిష్కరించారు. . అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాలనీకి సంబందించి ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యే గారిని, కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ గార్లను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్, కాలనీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, సెక్రటరీ కాళీ, రంగారెడ్డి, ఆర్ కె రెడ్డి, కృష్ణమూర్తి, లక్ష్మీ, శోభ గౌడ్, విజయ రెడ్డి, అలీముద్దీన్, శ్రీధర్ రెడ్డి, జగన్, స్వాతి, సతీష్, జనార్ధన్, బాబూరావు, ఉమామహేశ్వర రావు, పరశురామ్, నరేష్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్

కాప్రా, మేజర్‌న్యూస్ : చర్లపల్లి డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో ఉండే డ్రైనేజీలో కెమికల్ పైప్లైన్ కలపడం వల్ల కెమికల్ బ్లాస్ట్ అయ్యి దగ్గరలోని ఇండ్లలో తీవ్ర శబ్దంతో భయంతో ప్రజలు బయటికి రావడం జరిగింది విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి గురువారం నిన్న కమిషనర్ రోనార్డ్ రాస్ గారికి వినతిపత్రం అందజేశారు వెంటనే జాయింట్ కమిషనర్ పంకజ పొల్యూషన్ బోర్డు , జి హెచ్ ఎం సి అధికారులు, పోలీస్ సిబ్బంది స్పందించిఅక్కడికి వెళ్లి కెమికల్ విడుదల చేసిన కంపెనీ యాజమాన్యం మీద చర్యలు సంబంధిత అధికారులతో మాట్లాడి ఇళ్ల మధ్యలో ఇలా ఫ్యాక్టరీలు ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాలనీ వాసులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# కంట్రీ క్లబ్‌లో సంక్రాంతి సంబరం సందర్భంగా ఇంటర్నేషనల్ 24 మెంబర్ కార్డు ఆవిష్కరణ

## కంట్రీక్లబ్ వీఐపి ఇంటర్నేషనల్ కార్డు ఆవిష్కరణలో కనువిందు చేసిన సంక్రాంతి సంగీత ఆట పాటలు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: బేగంపేట కంట్రీక్లబ్ వీఐపి ఇంటర్నేషనల్ 24 మెంబర్ కార్డును ఆవిష్కరించింది. సంక్రాంతి ని పురస్కరించుకుని అంతర్జాతీయంగా పేరు కలిగిన టూరిజం ప్రాంతాలకి వెళ్లే విధంగా రూపొందించిన ఈ మెంబర్ షిప్ కార్డును కంట్రీక్లబ్ చైర్మన్ వై.రాజీవ్ రెడ్డి ఇక్కడ గురువారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇండియన్ ట్రెడిషనల్ థీమ్ తో నిర్వహించిన డాన్స్ ఫర్ఫామెన్స్ లు ఆద్యంతం అలరించాయి. ట్రెడిషన్ అటైర్స్ డిజైన్ చేసిన దుస్తుల్లో డాన్సర్లు టాలీవుడ్, బాలీవుడ్ సంక్రాంతి పాటలపై చేసిన నృత్యాలు ఉర్రూతలూగించింది. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ సంవత్సరం పాటు ఇటు సభ్యులు అటు గెస్ట్ సభ్యుల ను అలరించే విధంగా పలు ఫ్యామిలీ ఎంటర్ టైన్ మెంట్ కార్యక్రమాలను నిర్వహించే క్లబ్ గా పేరు పొందిందన్నారు. కంట్రీక్లబ్ వీఐపి ఇంటర్నేషనల్ 24 మెంబర్ సభ్యుడికి దక్షిణాసియా దేశాలలో – థాయిలాండ్, వియత్నాం, ఇండోనేషియా , బ్యాంకాక్, పట్టాయా, ఫుకెట్, బాలి, హనోయి వంటి అన్యదేశ గమ్యస్థానాలకు ఉచితంగా 7 రాతలు మరియు 8 రోజులు వెళ్లే విధంగా డిజైన్ చేశామన్నారు.

# ఫిజికల్‌గా ఫిట్‌గా ఉన్నప్పుడే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారు

## - టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి

బంజారాహిల్స్ మేజర్‌న్యూస్ : : ఆరోగ్యం, ఆట పాటలతో ఫిజికల్గా ఫిట్గా ఉన్నప్పుడే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలరని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమర్జెన్సీ మెడికల్ కిట్స్ అందజేత కార్యక్రమంలో ఆమె పాల్గొని రాజ్భవన్ హైస్కూల్, నిషల్క్ ప్రభాత్, వాసవి అప్పర్ ప్రైమరీ విద్యార్థులకు కిట్స్ ని అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. లక్ష్య సాధనలో అనుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ చూపాలన్నారు. కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా ఎమర్జెన్సీ మెడికల్ కిట్స్ అందజేయడం మంచి కార్యక్రమని అన్నారు.

# 14నా కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాయకుల స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ధనుర్మాసోత్సవములలో భాగంగా శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో తేది ★14 ఆదివారము★ రోజున ఉ. ★10.00★ గం.లకు శ్రీ గోదా రంగనాయక స్వామి వార్ల కళ్యాణోత్సవము నిర్వహించబడును.రూ.516/- చెల్లించి కళ్యాణోత్సవములో పాల్గొన్న భక్తులకు శ్రీ స్వామి, అమ్మవార్ల శేష వస్త్రములు, ప్రసాదములు అందించబడును. ఆసక్తి కలిగిన భక్తులు దేవస్థాన బుకింగ్ కౌంటరులో రుసుము చెల్లించి రశీదు పొందలని కార్యనిర్వహణాధికారి,చైర్మన్ మరియు ధర్మకర్తలు ఒక ప్రకటనలో తెలిపారు.



జై ఆర్యవైశ్య సేవా సమితి ఆద్వర్యం లో అమావాస్య అల్పాహారం కార్యక్రమం శ్రీకృష్ణ నగర్ ఏ బ్లాక్ లో నిర్వహించారు. కార్యక్రమం లో సభ్యులు , అచ్చింతలవార్ సాయిబాబా, మహంకాళి రాజేశ్వర్, కొండూరు శ్రీనివాస్, కొమ్మూరు రమేష్, తల్లం శ్రీనివాస్, కైలాస శ్రీనివాస్ , బైసాని నరసింహ, మాకం గోపాల్ ల్, ఉడుత సీతారాం, యెర్రం బాలరాజు ల్ , కేతేపల్లి సుధాకర్, పోతుగంటి నర్సింహులు, కల్లూరి సురేష్, ఆకుల ఉమామహేశ్వరరావు, పుట్టా రామకృష్ణ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు, పరిసర ప్రాంతాల వారు పాల్గొన్నారు. **జుబ్లీహిల్స్/ మేజర్ న్యూస్**



ముగ్గులపోటీఃఎల్‌బీ స్టేడియంలో జరుగుతున్న 'స్పోర్ట్స్ మీట్'లో హైదరాబాద్‌గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు ముగ్గులపోటీలో పాల్గొన్నారు.బాధ షాలిని,ఏ.ఉమా,బి.ప్రవల్లిక వేసిన ముగ్గులు విశేషంగా సమ్మోహనపరిచాయి. **–ముషీరాబాద్ మేజర్‌న్యూస్**

# సౌత్ జోన్ బాలికల సాఫ్ట్ బాల్ జట్టుకు ఎంపికైన ప్రవళిక

## అభినందించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండికి చెందిన సాఫ్ట్ బాల్ యువ క్రీడాకారిని సీహెచ్ ప్రవళిక సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ బాలికల ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 12వ తేది నుంచి జనగాం లో వివిధ దక్షినాది రాష్ట్రాలకు చెందిన సాఫ్ట్ బాల్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ప్రస్తుతం స్పోర్ట్స్ కోటాలో పంజాబ్ లోని లవ్లీ యూనివర్సిటీలో ఆమె విద్యాభ్యాసం సాగిస్తూ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా పాల్గొంటోంది. ప్రవళిక ను అభినందించిన ఎంఎల్ఏ పద్మారావు గౌడ్ ఆమె తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# 'డ్యాన్స్, మ్యూజిక్ నా ప్రాణం'-రాగరంజని



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః రాగఫైన్‌ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ రాగరంజని అకాడమీ కార్యాలయంలో అకాడమీ బాలల బంగారు భవిష్యత్తుకు పలుసూచనలు చేసారు. తనకు డ్యాన్స్,మ్యూజిక్ ప్రాణమని అన్నారు.బాలల కెరీర్‌కు డ్యాన్స్,మ్యూజిక్ దోహదపడతాయని అన్నారు.బాలలు కళలను సంపూర్ణంగా ప్రదర్శించడంలో నూరుశాతం విజేతలుగా నిలుస్తారని అన్నారు. దైవాంశతో కూడిన లలితకళలపట్ల తమ పిల్లలకు పరిచయం చేస్తున్న పేరెంట్స్‌ను ఆమె అభినందించారు.



సంక్రాంత్రి సంబురాల్లో భాగంగా శ్రీక్తిష్ణ నగర్ అ బ్లాక్ లోఅమరావతి స్కూల్ లో జరిగిన కార్యక్రమాల్లో శాసనాల వరుణ్ సందేశ్ వేసిన హరిదాసు వేషధారణ పలువుర్ని ఆకట్టుకుంది. సంస్కృతి సాంప్రదాయాలు ని కొనసాగించి అందరికీ ఆదర్శవంతంగా నిలుస్తున్నారు. జుబ్లీహిల్స్/ మేజర్ న్యూస్




సంక్రాంతి సంబరాల్లో భాగంగా వెంకటగిరి శ్రీ సాయిరాం స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నల్లపాటి రాజేశ్వరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. విద్యార్థులు చేపట్టిన వివిధ కార్యక్రమాలు తిలకించి అభినందించారు. కార్యక్రమం అలరించినా విద్యార్థులను ప్రిన్సిపాల్ అనిత, నస్రీన్ లను, ఉపాధ్యాయులను స్కూల్ చైర్మన్ నల్లపాటి రాజేశ్వరి వెంకటేశ్వరరావు అభినందించారు. **జుబ్లీహిల్స్/ మేజర్ న్యూస్**

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాహాయం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో 14వ వార్డు వినాయక నగర్ కాలనీ చెందిన గత 30 సంవత్సరాలుగా కాలనీలో నివసిస్తున్న బీహార్ చెందిన గోపాల్ రావు తన సతీమణి మిశ్రా దేవి క్యాన్సర్ తో గత కొన్ని నెలలుగా బాధపడుతుంది వైద్యులు చివరి స్టేజ్ లో ఉందని చెప్పడంతో వాళ్ల సొంత గ్రామానికి 70 వేల రూపాయలు అంబులెన్స్ ఖర్చులకు అవుతుందని విషయం తెలుసుకున్న కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అంబులెన్స్ ఖర్చులకు పదివేల రూపాయలు సాయం చేయడం జరిగింది. తనవంతు సహాయం అందించానని, అలాగే ప్రతి ఒక్కరూ స్పందించి ఆపదలో ఉన్నవారిని ఆదికోవాలని విజ్ఞప్తి చేశారు.ఆపదలో ఉన్నవారికి ఆనంద్ కృష్ణారెడ్డి సహాయం చేయడం పట్ల స్థానికులు అభినందనలు తెలియజేశారు.

# కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు న్యాయం చేయాలి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు గురువారం తాసిల్దార్ గ్రేసి బాయ్ కి వినతి పత్రం సమర్పించారు.. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మండలంలో పలువురు లబ్ధిదారులకు చెక్కులు మంజూరు అయ్యాయని వాటిని వెంటనే లబ్ధిదారులకు అందించాలని వారు పేర్కొన్నారు.. పెద్ద శంకరంపేట తిరుమలాపూర్ శివారులోని సర్వే నంబర్లు ఒకటి.. 237.. 238 .. 254.. లో అధికారులు సర్వే నిర్వహించి.. ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు.. ఈ సర్వే నంబర్లలో ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారి నుండి వెంటనే స్థలాలను తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని మండల ప్రజా ప్రతినిధులు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.. ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్.. దత్తు.. మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు.. సర్పంచులు నాయకులు నరేష్ రవీందర్ రమేష్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణితంలో ఎవరు రాణిస్తారో వారు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు

## పిఆర్టియు రాష్ట్ర సభ్యులు మాణయ్య



ఆందోల్ మేజర్ న్యూస్: జోగిపేటలోని ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో గురువారం మ్యాథ్స్‌ఫేర్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. గణితంలో ఎవరు రాణిస్తారో వారు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల మేధాసంపత్తి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులు ఆయా ప్రాజెక్టుల వివరాలను వివరించి ఆకట్టుకున్నారు. పాఠశాల ఎండీ నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానికంగా 40 సంవత్సరాలుగా ఈ పాఠశాలను నడుతపుతున్నామని, ఎంతో మంది విద్యార్థులను ఉన్నత చదువులు చదివేలా తీర్చిదిద్దినట్లు తెలిపారు. మొత్తం 180 మంది విద్యార్థులు గణిత ఫెయిర్‌లో పాల్గొని 124 రకాల ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సూర్యప్రకాశ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, టీఆర్ఏఎస్ఎంఏ ముఖ్య సలహదారుడు లింగాగౌడ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు, రిషి ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగిరెడ్డి, సెయింట్ ఆంథోని పాఠశాల అధ్యాపకుడు కిషన్, సీఆర్పీ విష్ణువర్ధన్‌రెడ్డిలతో పాటు ఉపాధ్యాయులు స్వాతి, అరుణ దేవి, రజిత, నరేందర్‌లు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన జిన్నారం గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి





జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను సందర్శించిన గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులతో కలిసి వారి వసతులు తెలుసుకొని చర్చించి వంటశాలను పరిశీలించి వారికి పెట్టే భోజనం వసతిని పరిశీలించరు.అనంతరం సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులను ప్రశంసించారు చర్చించి ఎటువంటి సమస్యలు లేవని విద్యార్థులని తమ పిల్లలుగా చూసుకోవాలని మనల్ని నమ్ముకొని వచ్చి చదువుకుంటున్నారని ఇటువంటి నిరుపేద పిల్లలకు అమ్మ నాన్న తనై చూసుకోవాలని వారికి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మేంద్ర గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బొమ్మల కుంట సూరి తదితరులు పాల్గొన్నారు. వారి వసతులు చాలా బాగా ఉన్నాయని ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాలకు వచ్చి మా పిల్లలతో కలిసి పాలుపంచుకున్న గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫొటో ఉండాలి

## –బంక చిరంజీవి యాదవ్



చిన్నకోడూర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో ఉండాలని.. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బంక చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఫొటోను తహశీల్దార్ జయలక్ష్మి కి అందజేశారు. అనంతరం బంక చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ..అధికారులు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటో ఉండేలా చూడాలని..సీఎం ఫొటో లేని కార్యాలయంలో తప్పకుండా ఫొటో ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్బు యాదవ్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి గొడుగు దిలీప్ కుమార్,మండల సీనియర్ నాయకులు గుడుమల్ల మల్లేశం,చౌదారం గ్రామ శాఖ అధ్యక్షుడు జెడల శ్రీశైలం,ఎం.డి బాబూమియా పాల్గొన్నారు.

# శ్రీ వీరభద్రేశ్వరుడిని దర్శించుకున్న భక్తులు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామిని పొలాల అమావాస్య ను పురస్కరించుకుని గురువారం అర్చకులు అభిషేకం,పూజాకార్యక్రమాలు,హారతిని నిర్వహించి,భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు,మన తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా,కర్ణాటక, మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వరుడిని దర్శించుకున్నారు,అనంతరం జొన్నగామ వాస్తవ్యులు వీరన్నపాటిల్,కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



జగదేవపూర్, మేజర్ న్యూస్ : జగదేవపూర్ మండల పరిధిలోని మాందాపూర్ గ్రామానికి చెందిన లింగాల కనకయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ లింగాల బిక్షపతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబానికి 2000 /– రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కనకయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న జగదేవపూర్ మండల ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షులు హేమ సురేష్ బాధ్యత కుటుంబానికి 3000/– రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి, నర్సింలు గోపా నరసింహులు పెద్దరాజు, విజయ్ రామచంద్రం రాజు నవీన్ సాయిలు విష్ణు సురేష్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను ఉపయోగిస్తే చట్ట ప్రకారం చర్యలు ఎస్సై వెంకట్ రెడ్డి




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సంక్రాంతి పండుగను పుష్కరించుకొని గాలి పటాల తో పాటు పక్షులను ఎగరనిద్దామని చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలి గాలి పటాలు ఎగరడం కోసం వినియోగించే గాంజా పూత పూసిన నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయి. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగింది ,ఈ యొక్క చైనా మాంజా ను నిల్వచేసిన, రవాణా చేసిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ యొక్క చైనా మాంజా ను ఎవరైనా తయారు చేసిన లేదా, అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు